## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

లక్సెట్టిపేటరూరల్, మార్చి 16: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం గాంధీ చౌక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆవోపా జిల్లా అధ్యక్షుడు వొజ్జాల రాజమౌళి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు కొత్త కిరణ్‌కుమార్, సత్య నారాయణ, రవీందర్, సత్తయ్య, నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ | 6:27
ఆదివారం
సహర్ | 5:00
సోమవారం

# మోగిన నగారా

- మే 13న పార్లమెంట్ ఎన్నికలు
- తక్షణమే అమల్లోకి ఎంసీసీ
- జిల్లాలో 6 లక్షలకు పైగా ఓటర్లు
- మావోయిస్టుల కదలికలపై పోలీసుల ప్రత్యేక నిఘా





మంచిర్యాల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): దేశంలో పార్లమెంట్ ఎన్నికల నగరా మోగింది. మే 13న లోక్‌సభ ఎన్నికలు నిర్వహించనున్నారు. జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ మేరకు చీఫ్ ఎలక్షన్ కమిషన్ రాజీవ్‌కుమార్ శనివారం ఎన్నిల షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే లోక్‌సభ ఎన్నికలపై ఫోకస్ చేసిన జిల్లా ఉన్నతాధికారులు అందుకు సన్నద్ధం చేశారు. కాగా షెడ్యూల్ విడుదలతో విధి విధానాల నిర్వహణపై దృష్టి సారిస్తున్నారు.

### ఏర్పాట్లలో అధికారులు బిజీ..

పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రారంభించడంతో ఏర్పాట్లలో అధికారులు బిజీ అయ్యారు. పోలింగ్ స్టేషన్లు, ఈవీఎంల ఏర్పాటు, నియోజక వర్గాల వారీగా రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకం తదితర పనులు ఇప్పటికే పూర్తి చేశారు. ఓటరు జాబితాకు కూడా తుది మెరుగులు దిద్దగా, ఎన్నికలకు సరిపడా ఈవీఎంల విడిభాగాలు ఇప్పటికే జిల్లాకు చేరుకు న్నాయి. వాటికి కలెక్టరేట్ సముదాయంలో ఓ గదిలో భద్రపరిచి పటిష్ట భద్రత కల్పిస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ నేతృత్వంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖలకు చెందిన అధికారులు ఏర్పాట్లలో నిమగ్న మయ్యారు.

### జిల్లాలో ఓటర్ల సంఖ్య..

జిల్లాలో ఓటర్ల సంఖ్యకు సంబంధించి ఆగస్టు 21 ముసాయిదా జాబి తాను ముందుగా విడుదల చేసిన అధికారులు మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించారు. ఆగస్టు 26, 27 తేదీలతోపాటు సెప్టెంబరు 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించి చివరిగా చేర్పులకు అవకాశం కల్పించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తుండగా, తుది జాబితాను త్వరలో విడుదల చేయనున్నారు.

జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరులలో ముసాయిదా ప్రకారం 741 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 6,17,901 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 3,08,630, మహిళలు 3,09,229, ఇతరులు 42, సర్వీసు ఓటర్లు 627, ఎన్‌ఆర్‌ఐలు 29 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో 27,907 మంది కొత్తగా నమోదయ్యారు. మంచిర్యాలలో 2 లక్షల 64వేల 540 మంది ఓటర్లు ఉండగా, వారిలో పురుషులు లక్షా 31వేల 871, స్త్రీలు లక్షా 32వేల 292 మంది, థర్డ్ జండర్ 23, ఎన్‌ఆర్‌ఐలు 21, సీర్వసు ఓటర్లు 333 ఉన్నారు. చెన్నూరులో లక్షా 84వేల 256 మంది ఓటర్లు ఉండగా పురుషులు 91వేల 969, స్త్రీలు 92 వేల 141, థర్డ్ జండర్ 07, ఎన్‌ఆర్‌ఐ 06, సర్వీసు ఓటర్లు 133 మంది ఉన్నారు. బెల్లంపల్లిలో మొత్తం ఓటర్లు లక్షా 69 వేల 761 మంది ఉండగా, పురుషులు 84 వేల 790, స్త్రీలు 84వేల 796, థర్డ్ జండర్ 12, ఎన్‌ఆర్‌ఐ 02, సర్వీసు ఓటర్లు 161 మంది ఉన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 27,907 మంది కొత్త ఓటర్లు నమోదయ్యారు. కాగా తుది ఓటర్ జాబితా విడుదల చేస్తే కొన్ని మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది.

### షెడ్యూల్ విడుదలతో..

ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా ప్రభుత్వపరంగా చేపట్టబోయే నూతన పనులకు ఆంక్షలు ప్రారంభమయ్యాయి. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిలిపివేయనున్నారు. అభ్యర్థుల ఎన్నికల ప్రచారంపైనా అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించనున్నారు. నగదు, బహుమతుల పంపకం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు చమరగీతం పలకనున్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిపై ఎన్నికల నియమావళి కింద కేసులు నమోదు చేయనున్నారు. జిల్లా యంత్రాంగం మొత్తం ఎన్నికల కమిషన్ అజమాయిషీ కిందకు వెళ్లనుంది. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రూ. 50వేలకు మించి నగదుకు సంబంధించిన రసీదు, ఆధారాలు తప్పనిసరిగా అవసరం ఉంటుంది. లేనిపక్షంలో ఈసీ సీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. బంగారం, వెండి ఆభరణాల కొనుగోలుకు సంబంధించిన రసీదులు కూడా తప్పని సరి. కొనుగోలు, అమ్మకాలు, ఆస్పత్రుల బిల్లులు చెల్లింపులకు సంబంధించి రసీదులు అందుబాటులో ఉంచుకోవాలి.

### నిఘా ముమ్మరం..

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టుల కదలికలపై పోలీస్‌శాఖ ప్రత్యేక దృష్టిసారించింది. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు నేతృత్వంలో ప్రత్యేక బలగాలు నిఘా ముమ్మరం చేశాయి. మంచిర్యాల జిల్లా మహారాష్ట్ర సరిహద్దును కలిగి ఉంది. ఇందులో ఇంటర్ స్టేట్, డిస్ట్రిక్ట్ బార్డర్ ఉన్నాయి. ఇంటర్ స్టేట్ బార్డర్‌లో భాగంగా కోటపల్లి వద్ద అంతర్ జిల్లా చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. ఇంటర్ డిస్ట్రిక్ట్ బార్డర్‌లో భాగంగా భూపాలపల్లి, కరీంనగర్, ఆసిఫాబాద్ ఉన్నాయి. వాటితోపాటు ప్రాణహిత సరిహద్దు పాయింట్లు కూడా ఉన్నాయి. దేశీదారు, గుడుంబా, గంజాయి, తదితర ప్రలోభాలకు సంబంధించిన వస్తువులు రవాణా కాకుండా గట్టి చర్యలు చేపడుతున్నారు. దీంతోపాటు కోటపల్లి మండలం రాపన్ పల్లి వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు.

పోలీస్ శాఖతోపాటు ఎక్సైజ్, రెవెన్యూ, తదితర శాఖల అధికారులు ఇందులో తనిఖీలు నిర్వహిస్తారు. కూంబింగ్, వాహనాల తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. సింగరేణి ప్రాంతం కావడంతో సికాస కార్యకలాపాలు ఊపందుకునే అవకాశాలు ఉండటంతో దానిపైనా కూడా పూర్తిస్థాయిలో దృష్టిసారిస్తున్నారు. అలాగే ప్రముఖుల భద్రత దృష్ట్యా కూడా దృష్టి సారించారు. ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టులపై ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ విషయమై ఈ నెల 15న జైపూర్ మండలం ఎస్టీపీపీ సమావేశ మందిరంలో అంతర్‌రాష్ట్ర, జిల్లా సరిహద్దు పోలీసు అధికారుల సమావేశం నిర్వహించారు. ఇరు రాష్ట్రాల, సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పని చేసేలా మార్గనిర్దేశం చేశారు. మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు.




ఎన్నికల సందర్భంగా జైపూర్‌లో చర్చిస్తున్న తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులు

## ఎన్నికల నిబంధనలు అమలు చేయాలి

**- కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్**



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 16 : లోక్‌సభ ఎన్నికల కార్యాచరణ విడుదల అయినందున ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో పాటు జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలు నాయకులకు సంబంధించిన హోర్డింగులు తొలగించాలని సూచించారు. ఈ నెల 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల వుతుందని, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూం, మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పోలీసు బందోబస్తు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ మోతీలాల్, మంచిర్యాల ఆర్డీవో రాములు, తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల నిఘా

కోటపల్లి, మార్చి 16: పార్లమెంట్ ఎన్నికల ప్రకటన నేపథ్యంలో తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులపై పూర్తిస్థాయి నిఘా పెడుతున్నట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని రాపన్‌పల్లి వద్ద అంతర్రాష్ట్ర వంతెన సమీపంలో ప్రాణహిత సరిహద్దు తీర ప్రాంతాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చిన నేపథ్యంలో సరిహద్దులో చెక్‌పోస్టు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహారాష్ట్రలోని సిరొంచ తాలూకా సీఐలు సమాధాన్‌చౌహాన్, సుదర్శన్‌కాట్కర్‌తో పాటు మాట్లాడిన సూచనలు చేశారు. కార్యక్రమంలో చెన్నూ రు రూరల్ సీఐ సుధాకర్, కోటపల్లి ఎస్సై రాజేందర్, పోలీసులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరం పోస్టర్ల విడుదల

చెన్నూరు, మార్చి 16: కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రి, గర్మిళ్ల లయన్స్‌క్లబ్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరం పోస్టర్లను చెన్నూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ శనివారం విడుదల చేశారు. అనంతరం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మోదుపురం వెంకటేశ్వర్ మాట్లాడుతూ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ ఎస్సై వెంకటేశ్వర్‌రావు, ఏఎస్సై ఎర్రయ్య, సామాజిక సేవకులు తిరుపతి, వెంకటనర్సయ్య, రమేశ్, జగదీష్ ఆర్‌ఎంపీ సంపత్, రవీందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## 'అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి'

భీమారం, మార్చి 16: మండలంలో వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లుగా మార్చి లక్షల రూపాయలకు విక్రయిస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని భీమారం యువకులు శనివారం ఎంపీడీవో రాథోడ్ రాధకు వినతి పత్రం అందించారు. అలాగే అక్రమంగా మట్టి, ఇసుకను రాత్రివేళ తరలిస్తున్నారని , వీటి అక్రమ రవాణాను అరికట్టాలని కోరారు.

## రోడ్డు నిర్మాణం నిలిపివేయాలి

శ్రీరాంపూర్, మార్చి 16: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో అవసరం లేని చోట కౌన్సిలర్ రోడ్డు వేస్తున్నారని, పనులు నిలిపివేయాలని వార్డు ప్రజలు మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఆయనకు వినతిపత్రం అందజేశారు. తమ కాలనీలో ఇళ్ల ముందు సీసీ రోడ్డు ఉందని, కానీ గత 25 ఏళ్లుగా ఇంటి వెనకాల రోడ్డు లేదన్నారు. ఈ విషయం తెలిసినప్పటికీ 17వ వార్డు కౌన్సిలర్ తన స్వలాభం కోసం, రోడ్డు వేసి బిల్లులు పొందేందుకు యత్నిస్తున్నాడని అన్నారు. ప్రజలకు అవసరం లేకున్నా రోడ్డు వేసేందుకు ఇళ్ల వెనకాల పనులు ప్రారంభించాడన్నారు. ఈ విషయం గురించి గతంలో తాము మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అయినా కౌన్సిలర్ తన సొంత లాభం కోసం స్థానిక ప్రజలను రెచ్చగొట్టి రోడ్డు వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తాము రోడ్డు వేసేందుకు వ్యతిరేకం కాదని, అవసరం ఉన్నచోట నిధులు వెచ్చించి వేసుకోవాలని సూచించారు. ఈ విషయంలో కలుగజేసుకొని రోడ్డు నిర్మాణాన్ని నిలిపివేసి, న్యాయం చేయాలని వార్డు ప్రజలు జె నర్సింగ్, రాజమణి, సంతోష్, శ్రీకాంత్, శ్రీహరి, హరీష్, తదితరులు మున్సిపల్ చైర్మన్‌ను కోరారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ

కోటపల్లి, మార్చి 16: మండలంలోని నాగంపేట గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, రెండు బోర్ వెల్‌ల పనులకు శనివారం మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజమల్లగౌడ్ భూమి పూజ చేశారు. వారు మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ ప్రసాద్ తివారీ, మాజీ సర్పంచు కామెర పద్మసంతోష్, కార్యదర్శి తిరుపతి, నాయకులు విశాల్ ప్రసాద్ తివారీ, రమేశ్, అంకయ్య, మల్లయ్య, అశోక్, సంతోష్, మధునయ్య, మహేష్, సమ్మయ్య, దేవయ్య, లింగయ్య, సంతోష్ పాల్గొన్నారు.

## అంబులెన్స్ డ్రైవర్లకు అవగాహన

ఏసీసీ, మార్చి 16: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రైవేటు అంబులెన్స్ యాజమానులు, డ్రైవర్లకు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏసీపీ ప్రకాష్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాల నుంచి చికిత్స కోసం వచ్చే రోగుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కమీషన్‌లకు లాలూచీ పడి రోగులను మోసం చేయవద్దని, అసోసియేషన్ నిబంధనలను అడ్డు పెట్టుకుని రోగి ప్రాణాలతో చెలగాటమాట వద్దని హెచ్చరించారు. ప్రైవేటు అంబులెన్స్‌లపై ఇప్పటికే చాలా ఫిర్యాదులు వచ్చాయని, పద్ధతి మార్చుకోకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్, ఎస్సైలు లక్ష్మణ్, మహేందర్, రాములు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో



మంచిర్యాలలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏసీసీ, మార్చి 16: ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరాస్తాలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సీబీఐ, ఈడీలను రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీయడానికి దుర్వినియోగం చేస్తుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించడానికే ఎన్నికల ముందు కవితను అరెస్టు చేశారన్నారు. వెంటనే కవితను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గాదె సత్యం, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రిటౌన్:** ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం బీఆర్ఎస్ దాని అనుబంధ సంఘాల నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద గల కోల్‌బెల్ట్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జె రవీందర్, కొంగల తిరుపతిరెడ్డి, ఎండీ అబ్బాస్, మేడిపల్లి సంపత్, ఓ రాజశేఖర్, బట్టు రాజ్‌కుమార్, బోరిగం వెంకటేష్, బండారి సూరిబాబు, మద్ది శంకర్, బర్ల సదానందం, పల్లె నర్సింహులు, మేడిపల్లి మల్లేష్, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి:** బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసిందని శనివారం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, జాగృతి రాష్ట్ర నాయకుడు సాజిద్ ఆధ్వర్యంలో పట్టణంలోని కాంటా చౌరస్తాలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సత్యనారాయణ, బానయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

**చెన్నూరు:** ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ చెన్నూరు పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. కవితను అరెస్టు చేయడం అన్యాయమని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రామకృష్ణాపూర్:** రామకృష్ణాపూర్‌లో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌కు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించి మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు డాకర్ రాజా రమేశ్, బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సోషల్ మీడియా, మహిళా, యువజన నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

**- పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్**

ఏసీసీ, మార్చి 16: బీజేపీతోనే పెద్దపల్లి పార్లమెంట్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలో పదేళ్లలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మరోసారి మోదీ అధికారంలోకి వస్తేనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని చెప్పారు. ప్రజలు బీజేపీకే ఓటు వేయాలని కోరారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ మాట్లాడుతూ ప్రజలు తమ పార్టీ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ప్రధాని పేదల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బెల్లంపల్లి, మార్చి 16: బెల్లంపల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బజార్‌ఏరియాలోని రోడ్ నెంబర్ 2, 3, 4, కన్నాల బస్తీ, పోస్టాఫీసు బస్తీ, గ్రౌండ్ బస్తీ, పెద్దనపల్లి, కాల్‌టెక్స్, గాంధీనగర్, గంగారాంనగర్, టేకుల బస్తీ ఏరియాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

**కోటపల్లి:** కిష్టంపేట నుంచి కోటపల్లి వెళ్లే 33కేవీ లైన్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కోటపల్లి, ఆల్గామ, దేలువాడ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

**చెన్నూరు:** చెన్నూరు సబ్‌స్టేషన్‌లో కొత్త 132కేవీ లైన్ పనుల వల్ల ఆదివారం ఉదయం 9 గంటల నుంచిమధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ఆస్పత్రుల్లో విజిలెన్స్ తనిఖీలు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 16: జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రులు, ఆర్‌ఎంపీ క్లినిక్‌లపై విజిలెన్స్ అధికారులు శనివారం తనిఖీ చేశారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు జరిగినట్లు తెలుస్తోంది. అర్హతలు లేని వారు సైతం వైద్యులుగా చలామణి అవుతూ, వైద్య చికిత్సలు చేస్తున్నారని, అల్లోపతి, యాంటీ బయాటిక్స్ వినియోగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ఎన్ఎంసీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి, చర్యలు చేపట్టనున్నట్లు టీఎస్ఎంసీ సభ్యుడు తెలిపారు. ఈ విషయంపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి సుబ్బారాయుడును వివరణ కోరగా, ఆస్పత్రులలో తనిఖీల గురించి సమాచారం లేదని తెలిపారు.

## కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

కోటపల్లి, మార్చి 16: మండలంలోని మల్లంపేట గ్రామంలో శనివారం కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి చెందింది. అటవీ ప్రాంతం నుంచి దాహం తీర్చుకునేందుకు గ్రామ పొలిమేరల్లోకి రాగా కుక్కలు వెంబడించాయి. తీవ్ర గాయాలపాలైన దుప్పి పరిగెత్తుకుంటూ గ్రామంలోకి వచ్చింది. దీంతో గ్రామస్థులు చూసి దుప్పిని పట్టుకుని కుక్కల బారి నుంచి కాపాడారు. కాగా తీవ్ర గాయాలపాలైన దుప్పిని చికిత్స నిమిత్తం నీల్వాయి రేంజ్ కార్యాలయానికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు అటవీ అధికారులు తెలిపారు. అనంతరం మృతిచెందిన దుప్పిని అధికారులు ఖననం చేశారు.

## కోతులకు పండ్లు పంపిణీ

జైపూర్, మార్చి 16: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ నాయకులు శనివారం జైపూర్ అటవీ ప్రాంతంలోని మల్లికార్జున దేవాలయం జాతీయ రహదారి పక్కన గల కోతులు, పక్షులకు పండ్లు, నీరు, చిరుధాన్యాలు పంపిణీ చేశారు. తొట్టి ద్వారా తాగునీటి సౌకర్యం కల్పించారు. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చుంచు రాజ్‌కిరణ్, ప్రధాన కార్యదర్శి ఎల్క సంతోష్, ఉపాధ్యక్షుడు ఒడ్నాల రవీందర్ మాట్లాడుతూ ఎండ అధికంగా ఉండడంతో కోతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజేశం, శివారెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, రమేశ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.


**ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీమతి బజ్జూరి నాగలక్ష్మీ W/o. సురేష్, వృత్తి : గృహిణి, నివాసం: మంచిర్యాల, మండలం: మంచిర్యాల, జిల్లా: మంచిర్యాల, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జిల్లా ప్రజాపరిషత్ మంచిర్యాల, సబ్ జిల్లా లక్సెట్టిపేట, రెవెన్యూ మండలం లక్సెట్టిపేట మున్సిపాలిటీ లక్సెట్టిపేటకు చెందిన కోడ్ నెంబర్ 19320138 చెందిన నివేశన స్థలం ఇంటి నెంబర్ 10-40, ఇందులో నిర్మించిన బెంగుళూరు గూన కప్పుడు విస్తీర్ణం 438.48 చ.ఫీట్లు పూర్తి స్థల విస్తీర్ణం 216.82 చ.గజాలు కలదు. దీనికి పూర్తిగ హద్దులు తూర్పు : లాయక్ అలీ గారి ఇల్లు, పడమర : అఫ్జల్ బీయాబాని గారి ఇల్లు, ఉత్తరం : 8-00 ఫీట్ల రోడ్డు, దక్షిణం : సయ్యద్ అహ్మద్ అలీ గారి భూమి
పై స్థిరాస్తికి బజ్జూరి నాగలక్ష్మీ గారు పూర్తి హక్కుదారులుగా వుండి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచి మంచిర్యాల వారి వద్ద తనఖా పెట్టబున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ, ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేది నుండి (7) రోజులలోపల ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు..
ఇట్లు సం/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్: 9849331558



ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

ఉచిత శిక్షణ-ఉపాధి

★ SOLAR, 5G, DRONE, HARDWAREలతోపాటు కంప్యూటర్‌లో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించబడును. సంప్ర: PMKK కోటక్ మహేంద్ర బ్యాంక్ ఎదురుగా, మంచిర్యాల. సెల్ : 70957 80999, 70959 06999, 70958 07999.
AJK-158794

SITUATION VACANT

★ Wanted Insurance Advisers.
Salary Basic Conditions Apply
Contact Cell : 98480 73605
AJH-01604

3+2 స్కీం కలదు

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147


# రాజీమార్గమే రాజమార్గం

**- జిల్లా ప్రధాన, సెషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు**



లోక్ అదాలత్‌లో పాల్గొన్న జడ్జి బోయ శ్రీనివాసులు

ఏసీసీ, మార్చి 16: రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన, సెషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు అన్నారు. శనివారం జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు లోక్ అదాలత్‌ను నిర్వహించినట్లు తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకుని కక్షిదారులు విలువైన సమయాన్ని , డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అన్నారు. మంచిర్యాల జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో నాలుగు బెంచీల ద్వారా నిర్వహించిన లోక్ అదాలత్‌లో 3,660 కేసులు పరిష్కారమయ్యాయి. జిల్లాలోని అన్ని కోర్టుల్లో కలిపి 9,195 కేసులతో పాటు 18 ప్రిలిటికేషన్ బ్యాంకు కేసుల్లో రాజీ కుదరగా రూ. 7,79,800 సెటిల్‌మెంట్ అయ్యింది. ఈ లోక్ అదాలత్‌లో అదనపు సీనియర్ సివిల్ జడ్జి అర్పితరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జిలు ఉపనిషద్వానీ, నిరోషా, న్యాయవాదులు , బ్యాంకు అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

**లక్సెట్టిపేటరూరల్:** లోక్ అదాలత్‌లో పరిష్కరించిన కేసులకు ఎలాంటి అప్పీలుకు అవకాశం ఉండదని. శాశ్వత పరిష్కారం జరుగుతుందని లక్సెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లాషరీఫ్ అన్నారు. శనివారం లక్సెట్టిపేట మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయలోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కోర్టు పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉండి ఇరువైపులా పార్టీలు రాజీపడే అవకాశం ఉన్నకేసులు పరిష్కరించేందుకు లోక్ అదాలత్‌లు నిర్వహిస్తున్నామ న్నారు. రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుని మంచి జీవితం గడపాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, భూమారెడ్డి, శ్రీధర్, సత్తన్న, సత్యనారాయణ, పద్మ, సత్యం, తాజుద్దీన్, ప్రకాశం, మల్లికార్జున్, గణేష్, సంజన, వినీత పాల్గొన్నారు.

**చెన్నూరు:** చెన్నూరు కోర్టులో శనివారం నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 910 కేసులు పరిష్క రించామని జూనియర్ సివిల్ జడ్జి రవి తెలిపారు. వివిధ కేసుల్లో రూ. 1,82,480 జరిమానా విధించామని చెప్పారు. కార్యక్రమంలో ఏపీపీ ప్రేమలత, బార్ ప్రెసిడెంట్ మల్లేశం, న్యాయవాదులు, బ్యాంకు అధికారులు, పోలీసులు పాల్గొన్నారు


సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు గా చేరాలనుకుంటున్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణీలో మీకు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

మంచిర్యాల : 94929 68431
బెల్లంపల్లి : 77806 58811
కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674
C.O : 99854 11276
ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

## ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన దంపతులకు సన్మానం

రామకృష్ణాపూర్, మార్చి 16: ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన దంపతులకు శనివారం సన్మానం చేశారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో గత 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న చంద్రమోహన్ టీజీటీ సోషల్ టీచర్‌గా, స్వరలత జూనియర్ లెక్చరర్‌గా ఎంపిక కాగా వీరిని శనివారం స్థానిక తవక్కల్ పాఠశాలలో చంద్రమోహన్ దంపతులను తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ సన్మానించారు.

## పరీక్షా కేంద్రాల పరిశీలన

కాసిపేట, మార్చి 16: మండలంలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల పరీక్ష కేంద్రాలను సోమవారం ఎంఈవో ప్రభాకర్ పరిశీలించారు. మోడల్ స్కూల్ 176 మంది , దేవాపూర్ డీఏవీ ఓరియంట్ జ్ఞాన మందిర్‌లో 124 మంది, మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలలో 73 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.

## కార్మికుడి మృతితో గనిపై విషాదం

కాసిపేట, మార్చి 16: కాసిపేట 2వ గనిలో జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహిస్తున్న కర్రె రాజు (36) మందమర్రి స్టోర్‌లో శనివారం జరిగిన ప్రమాదంలో మృతిచెందడం తీవ్ర విషాదం నింపింది. కార్మికుడు రాజు ఐఎంసీ డబుల్ స్టాప్ రేకుల కోసం వెళ్లి వాటిని ఎస్కార్టుతో లోడ్ చేసే క్రమంలో తీవ్ర గాయాలై మృతిచెందాడు.

## అదనపు డీఎల్‌పీవో బాధ్యతలు స్వీకరణ

బెల్లంపల్లి, మార్చి 16 : బెల్లంపల్లి అదనపు డీఎల్‌పీవోగా ఎస్‌కె సప్దర్ ఆలీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్ర మంలో డీపీవో వెంకటేశ్వర్‌రావు, డివిజనల్‌పంచాయతీ అధికారి ధర్మారాణి, ఎంపీవోలు బాపురావు, శ్రీనివాస్,పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల భూమిని కాపాడాలి

వేమనపల్లి, మార్చి 16: మండలంలోని ఆశ్రమ పాఠశాల భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ డిమాండ్ చేశారు. వేమనపల్లిలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కబ్జా చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో రాజు, ప్రేమ్‌కుమార్, వంశీ, శేఖర్, రమేష్, సిరి, రమ తదితరులు పాల్గొన్నారు.


ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం | SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ | SVC శివశక్తి ఎ/సి - కాప్రా
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | జీఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - బాలానగర్
ఏ.ఎం.బి. - గచ్చిబౌలి | నెక్లెస్ సత్య - కవాడిగూడ | సినిమాస్ - చందానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సిటీటౌన్ - మియాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | వర్షకి 70 ఎ/సి - అల్వాల్
తారకరామ 70ఎంఎం - కాచిగూడ | వైజయంతి 70 ఎ/సి - నాచారం
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | BR హైటెక్ - మాదాపూర్
తాఝ్కారి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ | పృథ్వీ 70 ఎ/సి - కాటేదాన్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
భుజంగ/రంగ 70 - జీడిమెట్ల | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | ముకుంద్ 70 - మేడ్చల్

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల





లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659 మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల




కళారత్న మూవీస్ 7815971127/ 9848028739

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00AM
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 8.00am | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00am
సుష్మ 70 - వనస్థలిపురం 8.00am | భుజంగ 70 - జీడిమెట్ల 8.00am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | సినిమాస్ - బాలానగర్

VAISHNAVI ARTS 8801447725

SUPER HIT నేడే చూడండి




శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,6.30 | తాఝ్కారి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | ఆర్తి 70ఎంఎం - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 4.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 6.00,9.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30,10.30
NAVODAYA PICTURES 9505093322, 9848028739

విజయయాత్ర

ఈ చిత్రానికి అఖండ ఘనవిజయం చేకూర్చిన అభిమాన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేయడానికి ఈ చిత్ర నటీనటులు, సాంకేతిక నిపుణులు మరియు ముఖ్య అతిథి బండి సంజయ్ గారు ఈ రోజు మధ్యాహ్నం 2.00 గంటల ఆటకు మమత - కరీంనగర్ మొదటి ఆటకు అమృత - హన్మకొండ, రెండవ ఆట 9.00 గంటలకు జెమిని - వరంగల్‌కు విచ్చేయుచున్నారు.





సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00 | అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15 | అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00 | సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30 | SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00 | సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00 | సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30 | SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30 | శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00 | శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30 | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15 | శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00

BHUVANESHWARI PICTURES

విజయవంతమైన 2వ వారం




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 2.00,9.00 | SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30
మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | సినీటౌన్ - మియాపూర్ 10.15,5.05 | జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | తాఝ్కారి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | సుష్మ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.45 | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | భుజంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

SUPER HIT నేడే చూడండి




మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM | తాఝ్కారి - ఇసిఐఎల్ 11.00AM

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి










# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్**

బెల్లంపల్లి, మార్చి 16: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం 159 మంది అర్హులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అలాగే రూ. 37 లక్షలతో కొనుగోలు చేసిన నూతన జేసీబీని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. అర్హులైన అభ్యర్థులందరు గ్యారంటీల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, ఆర్డీవో హరికృష్ణ, నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి:** గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శనివారం గ్రంథాలయాన్ని పరిశీలించి అభ్యర్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం రేవంత్‌రెడ్డి పెద్ద ఎత్తున నోటిఫికేషన్‌లు విడుదల చేస్తున్నారని చెప్పారు. నిరుద్యోగులు పరీక్షల కోసం కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలన్నారు. అనంతరం గ్రంథాలయంలో తోడె పద్మారెడ్డి కు టుంబీకులు అభ్యర్థుల కోసం ఏర్పాటుచేసిన ఉచిత భోజన సౌకర్యాన్ని ఎమ్మెల్యే ప్రారం భించారు. కార్యక్రమంలో నాయకులు ముచ్చర్ల మల్లయ్య, నాతరి స్వామి, మహేందర్, సూరిబాబు, గెల్లి జయరాం తదితరులు పాల్గొన్నారు.


ఇళ్ల పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

**కాసిపేట:** యువత సామాజిక కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శనివారం ఎస్‌కెమూర్తుజా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మూర్తుజా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నంప్రదీప్, నాయకులు వంశీకృష్ణరావు, కుమారస్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పార్టీల జెండాలు తొలగింపు

దండేపల్లి, మార్చి 16: రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో శనివారం మధ్యాహ్నం నుంచే మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రధాన సెంటర్ల వద్ద ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల జెండాలు, ఫ్లెక్సీలు, కటౌట్లు, ప్రచార పోస్టర్లను పంచాయతీ సిబ్బంది తొలగించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న క్యాలెండర్స్‌పైన రాజకీయ నాయకుల ఫొటోస్ ఉండడంతో వాటిని కూడా అధికారులు సిబ్బందిచేత తొలగింపజేశారు.

## పీఎఫ్ జమచేయడం లేదని సెల్ టవర్ ఎక్కిన కాంట్రాక్టు కార్మికుడు

జైపూర్, మార్చి 16: పీఎఫ్ జమచేయడం లేదని ఎస్టీపీపీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుడు మధు శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న సెల్ టవర్ ఎక్కాడు. గత కొంత కాలంగా పవర్‌మేక్ అనుబంధ కంపెనీలో పనిచేస్తుండగా తన ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) ఖాతా నుంచి నగదు విత్‌డ్రా చేసుకుంటే రావడం లేదని, దీనిపై సంబంధిత కంపెనీ సిబ్బందిని కలిసినా పరిష్కారం కాకపోవడంతో సెల్ టవర్ ఎక్కానని తెలిపాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంబంధిత కంపెనీ యాజమాన్యానికి తెలియజేయారు. వారు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో టవర్ దిగి కిందకు వచ్చాడు. హెచ్ఎంఎస్ నాయకులు సంపత్, సాయికృష్ణ మాట్లాడుతూ యాజమాన్యం కార్మికుడి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు లక్ష్యం కోసం శ్రమించాలి

బెల్లంపల్లి, మార్చి 16: విద్యార్థులు లక్ష్యం కోసం శ్రమించాలని ఆర్డీవో హరికృష్ణ అన్నారు. బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సీవోఈ) వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో హరికృష్ణ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో మహేశ్వర్‌రెడ్డి, డీసీవో బాలరాజు, గురుకులాల ప్రిన్సిపాల్‌లు సంధ్యారాణి, ప్రీనాథ్, స్వరూప, సంతోష్, సంగీత, పేరెంట్స్‌కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నగేష్‌గౌడ్, రమేశ్, తిరుపతి, వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, శ్రీనివాస్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఆటోలు చోరీ చేస్తున్న ఇద్దరి అరెస్టు

ఏసీసీ, మార్చి 16: ఆటోల చోరీకి పాల్పడుతున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. మంచిర్యాల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ బన్సీలాల్ వివరాలు వెల్లడించారు. పట్టణంలోని హమాలీవాడకు చెందిన అనుముల అశోక్, సప్తగిరి కాలనీకి చెందిన వంగళ శ్యాంకుమార్‌లు శుక్రవారం రాత్రి భగవంతం వాడలో ఇంటి బయట నిలిపి ఉంచిన మేడ శ్రావణ్‌కు చెందిన ఆటోను దొంగలించి శ్రీరాంపూర్ వైపు తీసుకువెళ్తున్నారు. హైవే రోడ్డుపై పోలీసులు తనిఖీలు చేస్తుండడం గమనించి తిరిగి మంచిర్యాల వైపు వస్తుండగా ఓవర్ బ్రిడ్జి సమీపంలో మంచిర్యాల పోలీసులు అనుమానా స్పదంగా కనిపించడంతో నిలిపివేశారు. దీంతో వారు దొంగతనం చేసినట్లు అంగీకరించారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా మూడు రోజుల క్రితం బస్టాండ్ సమీపంలో ఆపి ఉన్న మరో ఆటోను కూడా దొంగతనం చేసినట్లు అంగీకరించా రన్నారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు రెండు ఆటోలను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్సై మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి


రాకేష్(ఫైల్)

జన్నారం, మార్చి 16: సీనియర్ ఆఫీసర్ల వేధింపులు తాళలేక పురుగుల మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జన్నారం గ్రామానికిచెందిన తోకల రాకేష్ (37) నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు ఇరిగేషన్ కార్యాలయంలో టెక్నికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కొంత కాలంగా అదే కార్యాలయంలో పనిచేసే ఇద్దరు సీనియర్ ఆఫీసర్లు రాకేష్‌ను వేధిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం కడెంలోని కార్యాలయానికి వెళ్లిన రాకేష్ సాయంత్రం ఇంటికి వచ్చి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు మండల కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. కాగా రాకేష్ తండ్రి తోకల సురేష్ రెండు నెలల క్రితమే గుండె పోటుతో మృతిచెందాడు. తల్లి సరస్వతి, తమ్ముడు విశేష్ ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ఏసీసీ, మార్చి 16 : మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టివాడ ప్రాంతంలో శనివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని సీఐ బన్సీలాల్ తెలిపారు. మృతుని వయస్సు అందాదా 33 సంవత్సరాలు ఉంటుందని ఒంటిపైన బూడిదరంగు టీషర్టు ధరించి ఉన్నాడని చెప్పారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపర్చినట్లు తెలిపారు.

## వృద్ధుడి మృతదేహం..

రామకృష్ణాపూర్, మార్చి 16: రవీంద్రఖని రైల్వేస్టేషన్ 1వ నంబర్ ప్లాట్‌ఫాంపై సుమారు 70 నుంచి 75 సంవత్సరాలు గల గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైనట్లు రైల్వే పోలీసు కేసారం సంపత్ తెలిపారు. మృతుడు భిక్షాటన చేసుకొని జీవిస్తున్నాడని, తన వద్ద ఎలాంటి ఆధారాలు లేవని చెప్పారు. మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచామని తెలిపారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

భీమిని, మార్చి 16: వేసవి కాలంలో గ్రామాల్లో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాదం లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీపూర్, వడాల, రాజారం, అక్కలపల్లి, ఖర్జిభీంపూర్, చెన్నాపూర్, బిట్టూరుపల్లి, రాంపూర్, మల్లీడి, వెంకటాపూర్ గ్రామాల్లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బోర్ వెల్ పనులకు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో రూ. 5 లక్షలతో వంట షెడ్, లక్ష్మీపూర్, అక్కలపల్లి, ఖర్జిభీంపూర్, చిన్నగుడిపేట గ్రామాల్లో ఒక్కో పాఠశాలలో 5 లక్షల చొప్పున మరుగుదొడ్లకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కన్నెపల్లి మండల అధ్యక్షుడు రామాంజనేయులు, కన్నెపల్లి వైస్ ఎంపీపీ రాకేష్ శర్మ, నాయకులు మాధవరపు నర్సింగరావు, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, కస్తూర్బా ప్రత్యేకాధికారి కవిత పాల్గొన్నారు.

## గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

దండేపల్లి, మార్చి 16: గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని దండేపల్లి కస్టర్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ల వెంకటలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడి 1వ కేంద్రంలో శనివారం షోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజావాణి' రద్దు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 16: లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనందున 'ప్రజావాణి' కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రకటన వచ్చే వరకు ప్రజావాణి ఉండదని, సమస్యల పరిష్కారానికి వచ్చే ప్రజలు గమనించాని ఆయన కోరారు.

## ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

బెల్లంపల్లి, మార్చి 16 : ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి ముకేష్ అన్నారు. శనివారం బెల్లంపల్లి కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జడ్జి ముకేష్, తాండూర్ సీఐ కుమారస్వామితో పాటు న్యాయవాదులు , 30 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటి వైస్ చైర్మన్ బొప్ప సతీష్, మేనేజ్‌మెంట్ సభ్యులు అభినవ సంతోష్‌కుమార్, సురభి శరత్, కాసర్ల శ్రీనివాస్, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

## 'కార్మికుడి మృతిపై విచారణ జరిపించాలి'

బెల్లంపల్లి, మార్చి 16: మందమర్రి ఏరియా స్టోర్‌లో ప్రమాదవశాత్తూ మృతిచెందిన కార్మికుడు రాజు మృతిపై డీజీఎంఎస్‌తో విచారణ జరిపించాలని టీఎన్‌యూటీసీ ప్రధాన కార్యదర్శి మణిరాంసింగ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రమాదానికి బాధ్యులైన స్టోర్ ఇంజనీర్లు, కాసిపేట 2 గనిమేనేజర్‌ను, రక్షణ చర్యలను విస్మరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 108లో ప్రసవం

భీమిని, మార్చి 16 : మండలంలోని అక్కలపల్లి గ్రామానికి చెందిన రెడ్డి మహేశ్వరి అనే గర్భిణి శనివారం 108లో మగ బిడ్డకు జన్మనిచ్చింది. మహేశ్వరికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు కాల్ చేశారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది మహిళలకు ప్రథమ చికిత్స నిర్వహించి బెల్లంపల్లి కి తరలిస్తున్న తరుణంలో రాంపూర్ వద్ద పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. వాహనాన్ని నిలిపి సదరు మహిళకు 108 సిబ్బంది ఈఎంటి సాహిర్ పాషా, పైలెట్ ఖలీల్ లు పురుడు పోశారు. మహేశ్వరి మగ శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం వైద్యుల సూచన మేరకు బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# బీఆర్ఎస్ గెలుస్తుందనే భయంతోనే కవిత అరెస్టు


ఆసిఫాబాద్‌లో రాస్తారోకో చేస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు


జైనూరులో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆసిఫాబాద్/జైనూరు, మార్చి 16: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుస్తుందనే భయంతోనే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని ఆసిఫాబాద్‌లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జైనూరులో జడ్పీటీసి కోవ అరుణ ఆరోపించారు. లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్టు చేయడంపై జిల్లాకేంద్రంలో, జైనూరులో ప్రధానరహదారిపై బీఆర్ఎస్‌పార్టీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బీఆర్ఎస్ గెలుస్తుందన్న భయంతోనే బీజేపీ ఈడీ అధికారులతో కవితను అరెస్టు చేయించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీఎం మోదీ చోటా భయ్యా బడా భయ్యా లెక్క వ్యవహరిస్తూ ములాఖత్ అయ్యారన్నారు. అర్ధరాత్రి మహిళను అరెస్టు చేయడం రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కడమేనని అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా తెలంగాణ ఆడబిడ్డ ఎమ్మెల్సీ కవితను అరెస్ట్‌చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ప్రధాని మోది డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కవితపై కేసులు ఎత్తివేసి భేషరతుగా విడుదల చేయాలని లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఆసిఫాబాద్‌లో జడ్పీటీసీ ధ్రుపతాబాయి, ఎంపీపీ సౌందర్య, మోతీరాం, నాయకులు సరస్వతి, శ్రీనివాస్, భీమేష్, జీవన్, నిసార్, జైనూరులో ఎంపీపీ తోడ్సంభాగ్యలక్ష్మీ, వైస్ ఎంపీపీ ఆత్రంప్రకాష్, కనక యాదవ్‌రావ్, సహకార చైర్మన్ కొడపహన్నుపటేల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన సీఐలు


ఎస్పీ సురేష్‌కుమార్‌కు మొక్కను అందజేస్తున్న సీసీఎస్ సీఐ జగదీష్

ఆసిఫాబాద్, మార్చి 16: జిల్లాకు బదిలీపై వచ్చిన సీసీఎస్ సీఐ కె జగదీష్, కాగజ్‌నగర్ రూరల్ సీఐ రాంబాబు శనివారం ఎస్పీ సురేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

కౌటాల, మార్చి 16: మండలంలోని సాండ్‌గాంలో శనివారం పశువైద్యసిబ్బంది పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అన్నిగ్రామాల్లో నాలుగు నెలల పైబడిన పశు వులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సురేష్, సందీప్, భిక్షపతి, ప్రకాష్, శోభన్‌బాబు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే


వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

సిర్పూర్(టి), మార్చి 16: మండలంలోని భూపాలపట్నం గ్రామానికిచెందిన జాగిరి నరేష్ యాదవ్, నిఖితల వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. వారివెంట బీజేపీ నాయకులు, కార్యకర్తలున్నారు.

## బదిలీపై వెళుతున్న అధికారికి వీడ్కోలు

కాగజ్‌నగర్, మార్చి 16: బెల్లంపల్లి ఏరియా డీజీఎం(సివిల్)గా పనిచేసి కార్పొరేట్ జీఎం సివిల్ కార్యాలయానికి బదిలీపై వెళుతున్న ఆర్ సతీష్ బాబుకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియాలోని అన్ని విభాగాల అధిపతులు సతీష్‌బాబును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీవో ఉమాకాంత్, ప్రాజెక్టు ఇంజనీర్ వీరన్న, డీజీఎం(ఇఅండ్ఎం) ఏరియా వర్క్‌షాప్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 1,01,623 కేసులు పరిష్కారం

ఆసిఫాబాద్, మార్చి 16: జాతీయ లోక్ అదాలత్‌లో రాజీమార్గంద్వారా కేసుల పరిష్కరి స్తామని సీనియర్ సివిల్ జడ్జి కె యువరాజ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి అనంతలక్ష్మితో కలిసి లోక్ అదాలత్‌లో కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. ఈలోక్‌అదాలత్‌లో మూడుసివిల్ కేసులు, 2220 క్రిమినల్‌కేసులు, 99400 ఈచాలన్, పీఎల్‌సీ, బ్యాంకుపీఎల్‌సీ కేసులు మొత్తం 1,01,623 కేసులను పరిష్కరించామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్‌న్యాయవాదులు, కోర్టుసిబ్బంది పాల్గొన్నారు.



లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరిస్తున్న జడ్జి యువరాజ

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు


సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ఆసిఫాబాద్, మార్చి 16: ఆసిఫాబాద్ పట్టణంలో శనివారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టి ఏడాది పూర్తి కావడంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, నాయకులు బాలేష్‌గౌడ్, మంగ, మునీర్, చరణ్, అసద్, వసంత్‌రావు, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణకు సహకరించాలి

వాంకిడి, మార్చి 16: కుష్టువ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆరోగ్యశాఖ విస్తరణ అధికారి రవిదాస్ కోరారు. శనివారం మండలంలోని అర్లి, నౌదరి, చిచుపల్లి, దొడ్డిగూడ, అంతాపూర్, సవాతి గ్రామాల్లో కుష్టువ్యాధిని గుర్తించేందుకు వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి అవగాహన కల్పించారు. ఈనెల 24వరకు కుష్టు వ్యాధిని గుర్తించేందుకు మండలంలోని అన్నిగ్రామాల్లో ఇంటింటి సర్వే జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిపై కేసు

జైనూర్, మార్చి 16: మండలంలోని జామ్ని పరిసరాల్లోని పంటచేన్లలో గంజాయి సాగుచేస్తున్న అదేగ్రామానికి చెందిన అర్క సోముపై కేసు నమోదు చేసినట్లు జైనూర్ ఎస్సై సందీప్‌కుమార్ శనివారం తెలిపారు. పంటచేను లో గంజాయిసాగు చేస్తున్నట్లు సమాచారం అందిన మేరకు పంటచేనులోకి వెళ్లి పరిశీలించగా గంజాయి మొక్కలు కనిపించాయన్నారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆస్పత్రిలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

కెరమెరి, మార్చి 16: కెరమెరి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు లేక గిరిజన ప్రజలు వైద్యంకోసం దూరప్రాంతాలకు వెళ్తున్నారని ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీఐటీయూ జిల్లాఅధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఆసుపత్రిని సందర్శించి మాట్లాడారు. రెండునెలల నుంచి వైద్యులు లేక పోవడంతో గిరిజన ప్రజలకు వైద్యం అందడం లేదన్నారు. వెంటనే ఖాళీలను భర్తీ చేయాలన్నారు.

## 20 నుంచి కబడ్డీ పోటీలు

కెరమెరి, మార్చి 16: మండలకేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వర స్వామి జాతరలో భాగంగా ఈనెల20 నుంచి కబడ్డీ, 23న కుస్తీపోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కోవ దేవ్‌రావు, ఎల్లప్ప తెలిపారు. ఆసక్తిగల వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

## జీవో3ని పునరుద్ధరించాలి

జైనూర్, మార్చి 16: ఇటీవల సుప్రీం కోర్టు కొట్టివేసిన జీవో3ని పునరుద్ధరించి గిరిజనఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు సెడ్మకీ భగ్వంత్‌రావ్ కోరారు. ఆదేవిధంగా భారత రాజ్యాంగంలోని350(ఎ)లో ప్రాథమిక విద్యస్థాయి మాతృభాషలోనే బోధన నిర్వహించేందుకు కృషిచేయాలని ఆయన కోరారు.

## చలివేంద్రం ప్రారంభం

సిర్పూర్(టి), మార్చి 16: మండలకేంద్రంలోని బస్టాండు ఏరియాలో సామాజిక కార్యకర్త కిర్మరేతరుణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం ఆరె సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు శంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కిశోర్, రాజు, ఇష్పతుస్సేన్, తిరుపతి, శ్రీకాంత్, ప్రశాంత్,సయ్యద్‌బీన్‌సమద్,సందీప్ పాల్గొన్నారు.

## శీతల్‌మాత విగ్రహ పునఃప్రతిష్ఠ

కాగజ్‌నగర్, మార్చి 16: కాగజ్‌నగర్ సర్‌సిల్క్ రామమందిర్ ఆలయంలో శీతల్‌మాత విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండప ఆరాధన, హోమ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను స్వాధీనపర్చుకోవాలి

తిర్యాణి, మార్చి 16: మండలకేంద్రంలో కబ్జాకు గురైన ఏఎస్ఎం సబ్ సెంటర్, ఆర్ఐ భవనాలను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని జడ్పీటీసీ చంద్రశేఖర్, మాజీసర్పంచ్ గోపాల్, బాదిరావు శనివారం తహసీల్దార్ సునీల్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నేఏళ్లుగా మరమ్మతులకు నోచుకోక పోవడంతో కొందరు దర్జాగా కబ్జాకు పాల్పడ్డారని దీనిపై పలుమార్లు అధికారులు తెలియజేసినా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే భవనాలను స్వాధీనపర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కోడ్.. కూసింది

- లోక్‌సభ ఎన్నికలకు మోగిన నగారా
- మే 13న పోలింగ్
- జూన్4న కౌంటింగ్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రె

ఆసిఫాబాద్, మార్చి 16: లోక్‌సభ ఎన్నికలకు నగారా మోగింది. శనివారం నుంచి ఎన్నికలకోడ్ అమలులోకి వచ్చింది. లోక్‌సభ ఎన్నికలను ఏడువిడతల్లో నిర్వహించ నుండగా రాష్ట్రంలో నాల్గో విడతలో ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్18న వస్తుందని ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఏప్రిల్ 20నుంచి ప్రారంభమవుతుందని తెలిపింది. ఏప్రిల్29 వరకు నామినేషన్ల విత్‌డ్రా ప్రక్రియ పూర్తవుతుందని, మే13న పోలింగ్, జూన్ 4న ఓట్లలెక్కింపు జరుగనున్నట్లు కేంద్రఎన్నికల సంఘం వెల్లడించింది. ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్న రెండు నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారిగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ వ్యవహరించనుండగా ఏఆర్‌వోలుగా జిల్లా అదనపుకలెక్టర్‌లు దీపక్ తివారి, వేణు వ్యవహరించనున్నారు. జిల్లాలో 4,55,437 మంది ఓటర్లు ఉన్నారు.

**ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేస్తాం..**

దేశంలో జరగనున్న లోక్‌సభ సాధారణ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో కూడా శనివారం నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని దానిని పకడ్బందీగా అమలు చేస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఎస్పీ సురేష్‌కుమార్, అదనపుకలెక్టర్ దీపక్ తివారి, వేణుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల కోడ్ వచ్చినం దున నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని మే 13న ఎన్నికలు, జూన్ 4న కౌటింగ్ ఉంటుందన్నారు. రిటర్నింగ్ అధికారిగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ వ్యవహరించనున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సీవిజిల్ యాప్‌ను పకడ్బందీగా అమలు పరుస్తామన్నారు. ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు నిర్భయంగా ఓటు వేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేం దుకు కేంద్రబలగాలతో మార్చ్‌పాస్ట్ నిర్వహించామన్నారు. రూ.50వేల కంటే అదనంగావెంట తీసుకువెళ్తే తప్పనిసరిగా అందుకు సంబంధించిన రశీదు చూపించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో ఏఎస్పీప్రభాకర్‌రావు, డీఎస్పీ కరుణాకర్ ఉన్నారు.

# సరిహద్దులు దాటుతున్న రేషన్ బియ్యం

- ఆగని రేషన్‌బియ్యం అక్రమ రవాణా
- రేషన్ షాపులు.. లబ్దిదారుల నుంచి సేకరణ
- కేసులతోనే సరిపెడుతుండడంతో మళ్లీ అదే దందా
- పీడీ యాక్టుకు అవకాశం ఉన్నా దృష్టి సారించని అధికారులు


టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్న రేషన్ బియ్యం (ఫైల్)

బెజ్జూరు, మార్చి 16: రేషన్ బియ్యం దందా యథేచ్ఛగా సాగుతోంది. అక్రమంగా బియ్యం తరలిస్తూ దళారులు లక్షల రూపాయలు గడిస్తున్నారు. రాజకీయ అండదండలతో వ్యవహారానికి అడ్డూ అదుపులేకుండా పోతోంది. జిల్లాలోని పలుమండలాలు మహారాష్ట్రకు సరిహద్దున ఉండటంతో రేషన్ బియ్యం పెద్దఎత్తున సరిహద్దులు దాటుతోంది. రేషన్‌బియ్యం సేకరణకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ముఠాలు పని చేస్తున్నాయి. చైన్‌సిస్టంలా పనిచేస్తూ ఒకరినుంచి ఒకరు ప్రజల నుంచి బియ్యం సేకరిస్తున్నారు. వాటిని పెద్ద మొత్తంలో సేకరించి వ్యాపారులు మహారాష్ట్రకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బియ్యానికి కిలోకు రూ.10 వరకు కమీషన్ మిగులుతుండటంతో చాలామంది దీనిని వృత్తిగా మలుచుకుంటున్నారు. రేషన్ బియ్యం నిత్యం అక్రమరవాణా జరుగుతూనే ఉన్నా ఎప్పుడో ఒక్కసారి పట్టుబడటం గమనార్హం.

**రవాణా ఇలా..**

ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని తినేందుకు చాలా మంది ఇష్టపడటం లేదు. వీటిని వదిలి బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం కొంటున్నారు. ఇంట్లో దొడ్డు బియ్యం తినడం లేదని మరికొంత మంది విక్రయిస్తున్నారు. సగటున కిలోకు రూ.10చొప్పున దళారులకు, ఇతరులకు అమ్ముతున్నారు. సిర్పూర్ నియోజకవర్గంలోని మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న బెజ్జూరు, కౌటాల, సిర్పూర్(టి), చింతలమానేపల్లి తదితర మండలాల్లో రేషన్ దందా జోరుగా కొనసాగుతోంది. ఆయా మండలాల్లో సేకరించిన రేషన్ బియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా మహారాష్ట్రకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడి బియ్యానికి మహారాష్ట్రలో మంచి డిమాండ్ ఉండటంతో కొంతమంది అదేపనిగా పెట్టుకొని బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్నారు. ఇక్కడ కిలోకు రూ.10నుంచి 15వరకు కొనుక్కొని అక్కడ కిలోకు రూ.20నుంచి 25వరకు అమ్ముకుంటున్నారు. కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూరు మండలాల సరిహద్దున గల ప్రాణహిత నదిపై గూడెం వద్ద వంతెన పూర్తి కావడంతో అక్రమార్కులకు ఇది రాచమార్గంగా మారింది. ప్రతి నిత్యం రాత్రి వేళల్లో ద్విచక్రవాహనాలు, బొలేరో, ఆటోల్లో రేషన్ బియ్యాన్ని మహారాష్ట్రకు తరలించి లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇక సిర్పూర్ వంటి మండలం నుంచి రైళ్ల ద్వారా బియ్యాన్ని చేర్చుతూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు తరచూ దాడులు చేస్తున్నా అక్రమరవాణా మాత్రం ఆగడం లేదు. కొంతమంది దళారులు రేషన్ డీలర్ల వద్ద నుంచే రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నట్లు సమాచారం. డీలర్లు బియ్యం పంపిణీ చేస్తున్న సమయంలోనే దళారులు లబ్ధిదారుల నుంచి అక్కడే కొనుగోలు చేస్తున్నారు. కొంతమంది రేషన్ డీలర్లు కూడా దళారులతో చేతులు కలిపి ఈ వ్యవహారం నిర్వహిస్తున్నట్లు సమాచారం.

**తూతూ మంత్రంగా దర్యాప్తు..**

జిల్లాలో రోజుల వ్యవధిలోనే అధికారులు అక్రమంగా నిల్వఉంచిన, తర లిస్తున్న బియ్యాన్ని పట్టుకుంటున్నారు. కానీవాటి మూలాల్లోకి మాత్రం వెళ్లడం లేదన్నది సమాచారం. పట్టుబడిన వ్యక్తులు ఎక్కడి నుంచి వాటిని సేకరించారు. ఎన్ని నెలల నుంచి వ్యాపారం సాగుతోంది. తదితర అంశాలపై లోతుగా దర్యాప్తు జరగక పోవడం వల్లనే కేసులు నమోదైనా మళ్లీ ఇదే దందా సాగించడమో లేదంటే వారి ప్రతినిధులను ఈ వ్యాపారంలో దింపి వెనుక నుంచి నడిపించడం లాంటివి చేస్తున్నారని తెలుస్తోంది. దొరికిన బియ్యానికి లెక్కలు అడిగి చర్యలు తీసుకుంటున్నారు. తప్పితే వారి వ్యాపార చరిత్రపై ఆరాతీయడం లేదు. బియ్యం అక్రమరవాణాపై అధికారులకు సమాచారం అందిన సమయాల్లోనే దాడులకు పాల్పడి కేసులు నమోదు చేస్తున్నారే తప్ప అక్రమరవాణాపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రేషన్‌బియ్యం రవాణా అక్రమార్కులకు మూడు పువ్వులు ఆరుకాయలు అన్న చందంగా మారింది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని బియ్యం అక్రమరవాణాపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తాం..**

**విక్రం, ఎస్సై, బెజ్జూరు**



గ్రామాల్లో రేషన్‌బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తాం. రేషన్‌బియ్యం మహారాష్ట్రకు తరలించే వారిపై చర్యలు తప్పవు. బియ్యం నిల్వలు ఉన్నట్లయినా, తరలించినా సమాచారం అందిస్తే పట్టుకొని కేసులు నమోదు చేస్తాం.

# ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలి

- కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్


వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు, ఎన్నికల అధికారులు

ఆసిఫాబాద్, మార్చి 16: లోక్‌సభ ఎన్నికల కార్యచరణ విడుదల అయినందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. శనివారం డిల్లీనుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్, ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్రఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల 2024కార్యచరణ విడుదల చేసిన తరుణంలో ఎన్నికల ప్రవర్తననియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. రాజకీయఅంశాలను ఎన్నికల నిబంధనలమేరకు 24గంటల వ్యవధిలో తొలగించాలన్నారు. ప్రచారంలోభాగంగా ర్యాలీలు, సభలు సమావేశాల నిర్వహణకు రాజకీయపార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా అనుమతి పొందాలని తెలిపారు. ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల అవుతుందని, 25వ తేదీవరకు పోటీచేయు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయవచ్చని, 26న నామినేషన్ పరిశీలన, అనంతరం 29నతేదీ వరకు ఉపసంహరణ చేసుకోవచ్చన్నారు. మే13న పోలింగ్, జూన్4న కౌంటింగ్ ఉంటాయన్నారు. జూన్6న ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంద న్నారు. అప్పటి వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలులో ఉంటుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం గుర్తించబడిన 12 రకాల గుర్తింపు కార్డుల ద్వారా అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌కేంద్రాలలో అవసరమైన పూర్తిఏర్పాట్లుచేయాలని ఆదేశించారు. సమర్థవంతమైన ఎన్నికల నిర్వహణకు అధికారులు సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు.

**విధులను పకడ్బందీగా నిర్వహించాలి..**

కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, వేణు, ఎస్పీ సురష్‌కుమార్, కాగజ్‌గర్, ఆసిఫాబాద్ ఆర్డీవోలు సురేష్, లోకేశ్వరరావు, ఏఎస్పీ, నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో కలిసి ఫ్లయింగ్, స్టాటిక్, వీడియోసర్వేయలెన్స్ బృందాలతో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల కార్యచరణ విడుదలైనందున ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. ఈక్రమంలో అధికారులు తమ విధులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

## బీఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాజీనామా

- సిర్పూరులో కలకలం
- ఆర్ఎస్‌పీ వెంటనే ఉంటామంటున్న కార్యకర్తలు

కాగజ్‌నగర్, మార్చి 16: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ శనివారం తనపదవికి, పార్టీకి రాజీనామా చేసి బీఎస్పీ అధినేత మాయవతికి లేఖను పంపించారు. 2023అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూరు నియోజకవర్గం నుంచి బరిలో దిగిన విషయం తెలిసిందే. ఏడు నియోజకవర్గాల్లో గ్రామగ్రామాన తిరిగి తనకంటూ ప్రత్యేకతను చాటారు. కేవలం 4నెలల వ్యవధిలోనే ఏడు మండలాలు తిరిగారు. ఎన్నికల ఫలితాల్లో కూడా బీఎస్పీకి 40వేల ఓట్లను తీసుకొచ్చారు. తనదైన ముద్రవేశారు. త్వరలో జరిగే ఎంపీ ఎన్నికలకోసం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకోవటం ఒక్కసారి రాజకీయాల్లో ప్రకంపనం సృష్టించినట్లయింది. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని పేర్కొనటం, బీఎస్పీ అధినేతనుంచి బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు రద్దు చేయాలని పేర్కొనటం తదితర అంశాల నేపథ్యంలో బీఎస్పీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈవిషయాన్ని సిర్పూరు నియోజవర్గంలోని పలువురు నాయకులకు ఫోన్లు చేసి తెలిపారు. విషయం తెలుసుకున్న కొంతమంది నాయకులు ఆర్ఎస్‌పీని కలిసేందుకు హైదరాబాద్‌కు బయలు దేరివెళ్లారు. అలాగే పలువురు నాయకులు, కార్యకర్తలు స్థానిక మాజీ జడ్పీచైర్మన్ సిడాం గణపతి ఇంటికి కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆర్ఎస్‌పీ వెంటనే తామంతాఉంటామనిపేర్కొంటున్నారు. తదుపరి ఆర్ఎస్పీ తీసుకునే నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని పేర్కొంటున్నారు.

## నిఘా నీడలో పది పరీక్షలు

- మండలంలో మూడు కేంద్రాల ఏర్పాటు


సిర్పూర్(టి)లో హాల్‌టికెట్ నెంబర్లు వేస్తున్న ఇన్విజిలెటర్లు

సిర్పూర్(టి), మార్చి 16: ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. పూర్తిగా నిఘా నీడలో పరీక్షలు నిర్వహించేందుకు రెడీ అయింది. గత అనుభవాల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల్లోకి ఎవరిని సెల్‌ఫోన్లు అనుమతించకూడదని నిర్ణయం తీసుకుంది. చివరికి తనిఖీలకు వచ్చే ఆఫీసర్ల ఫోన్లు కూడా బయటే పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఈనెల18 నుంచి ఏప్రిల్2 వరకు పరీక్షలు జరుగనుండగా సిర్పూర్(టి) మండలవ్యాప్తంగా 575మంది హాజరుకానున్నారు. వీరికోసం మూడు కేంద్రాలను జిల్లాపరిషత్ సెకండరీపాఠశాలలో199మంది, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలురపాఠశాలలో195,టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికలు(డీపీఐపీ)లో181మంది పరీక్షలు రాయనుండగా అందుకు పూర్తి ఏర్పాట్లు చేసింది. సైన్స్ పరీక్ష మినహా అన్ని సబ్జెక్టులపరీక్షలు ఉదయం9.30నుంచి మధ్యాహ్నం12.30గంటల వరకు కొనసాగనున్నాయి. అయితే ఈనెల26,27తేదీల్లో జరిగే ఫిజిక్స్, బయోలజీ పేపర్లకు మాత్రం ఉదయం 9.30నుంచి 11గంటలవరకు ఎగ్జామ్ నిర్వహిస్తారు. ఉదయం 8.30గంటల నుంచే విద్యార్థులను సెంటర్లలోకి అనుమతి స్తారు. గతంలోలా అయిదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్షాకేంద్రంలోకి అనుమతిస్తారు. అయితే క్వశ్చన్ పేపర్లను సీఎస్ రూంలోని సీసీ కెమెరాల ముందు ఓపెన్ చేయాలని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రంలో ఏ చిన్న ఘటన జరిగినా దానికి సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రభుత్వపరీక్షల విభాగం అధికారులు పేర్కొ న్నారు. పరీక్షా కేంద్రంలో ఏమైనా ఘటనలు జరిగితే దానికి ఇన్విజిలేటర్లదే బాధ్యత అని పేర్కొన్నారు. ఇప్పటికే విద్యా ర్థులకు హాల్ టికెట్లు పంపిచామని, వెబ్‌సైట్‌లోనూ పెట్టామని అధికారులు తెలిపారు.

**పెంచికలపేట/జైనూర్:** మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఈనెల 18నుంచి జరగబోయే పదిపరీక్షలు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు సీఎస్ గోపాల్ తెలిపారు. ఈకేంద్రంలో 145మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జైనూరుజడ్పీపీఎస్ పరీక్షకేంద్రంలో208,బాలికలఆశ్రమోన్నత పాఠశాలలో220మందివిద్యార్థులు పరీక్షలకుహాజరుకానున్నారని ఎంఈవో సుధాకర్ తెలిపారు.

## పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం


మహిళా దినోత్సవంలో పాల్గొన్న డీఈవో అశోక్

కాగజ్‌నగర్, మార్చి 16: కాగజ్‌నగర్ కృష్ణవేణి పాఠశాలలో శనివారం పీఆర్టీయూ తెలంగాణశాఖ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈవో అశోక్ మాట్లాడుతూ పోటీప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించటం శుభపరిణామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ షాహిన్ సుల్తానా మాట్లాడుతూ మహిళలు అన్నింట్లో రాణిస్తుండటం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పరీక్షల విభాగం అధిపతి ఉదయ్‌బాబు, జిల్లాసైన్స్ అధికారి మధుకర్, జిల్లా అధ్యక్షుడు తౌటం శ్యాం సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య

వాంకిడి, మార్చి 16: మండలంలోని సోనాపూర్ గ్రామ పంచాయతీ లోని చిచ్చుపల్లి గ్రామానికి చెందిన పెందూర్ ప్రభు(30)శనివారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సైసాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభు వివాహ అనంతరం మద్యానికి బానిసయ్యాడు. ప్రతిరోజు భార్యతో గొడవపడుతూ ఉండేవాడు. తాగినమత్తులో కొంత వ్యవసాయ భూమిని కూడా అమ్మేశాడు. దీంతో భార్య ప్రభుతో విడాకులు తీసుకుంది. అప్పటినుంచి ఒంటరిగానే ఉంటూ ప్రతిరోజు మద్యం తాగేవాడు. శుక్రవారం ఉదయంనుంచి కనబడకపోవడంతో వరుసకు చిన్నమ్మ అయిన ద్రుపతాబాయి అతని ఇంటికి వెళ్లి చూడగా ఉరివేసుకుని కనిపించాడు. మృతుడి అక్క భీంబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.




## ఉద్యోగుల కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీరు

శ్రీరాంపూర్, మార్చి 16: సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్‌ను ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్‌వీకే శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన నీటిని శుభ్రం చేసే వ్యవస్థను సీసీసీలో శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు తాము చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రూ.16కోట్లతో రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. దీనిద్వారా శ్రీరాంపూర్ నుంచి బెల్లంపల్లి ఏరియా వరకు స్వచ్ఛమైన తాగు నీరందించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో జీఎం బి సంజీవరెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య, ప్రధానకార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, అధికారుల సంఘం కేంద్ర కార్యదర్శి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.


ఫిల్టర్‌ను ప్రారంభిస్తున్న డైరెక్టర్

# ఏరియా స్టోర్‌లో ప్రమాదం..కార్మికుడి మృతి

మందమర్రిటౌన్, మార్చి 16: మందమర్రి ఏరియాస్టోర్‌లో శనివారం డబ్ల్యూస్టాప్ రేకులు మీదపడి కాసిపేట2 గనిలో పనిచేస్తున్న కర్రె రాజు(35) అనే జనరల్ మజ్దూర్ కార్మికుడు మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే శనివారం రాజు, మరో ఐదుగురు కార్మికులతో కలిసి డబ్ల్యూస్టాప్ రేకులను స్టోర్ నుంచి గనికి తీసుకువెళ్లేందుకు మందమర్రి ఏరియాస్టోర్‌కు వచ్చాడు. ఇండెంట్ ద్వారా రేకులను ఎస్కార్టు ద్వారా లారీలో ఎక్కించే ప్రయత్నం చేశారు. రేకులను ఎస్కార్టు లేపుతుండగా లారీలోకి నెట్టే ప్రయత్నంలో ఒక్కసారిగా ఎస్కార్టుకు ఉన్న తాడు తెగడంతో రాజుపై రేకులకట్ట పడడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. తోటి కార్మికులు అధికారులకు సమాచారం అందించడంతో రాజును హుటాహుటిన అంబులెన్స్‌లో రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందాడని తెలిపారు. కాసిపేట2 గనిలో విషాదం అలుముకుంది. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. ప్రమాదం గురించి తెలుసుకున్న కార్పొరేట్ సేఫ్టీ జీఎం గురువయ్య, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం కేహెచ్ఎన్ గుప్తా, మందమర్రి జీఎం మనోహర్ సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాదవివరాలు అడిగి తెలుసుకున్నారు.

**పుట్టిన రోజు జరుపుకున్న మరుసటి రోజే మృత్యువాత..**

కర్రె రాజు తన స్వగ్రామమైన పెర్కపల్లిలో శుక్రవారం తన 35వ పుట్టిన రోజును కుటుంబీకులు, స్నేహితుల మధ్య సంతోషంగా జరుపుకున్నాడు. అందరికీ పుట్టినరోజు విందు ఇచ్చిన రాజు శనివారం ఉదయం విధుల్లో ఉండగా ప్రమాదవశ్తు మృతిచెందడాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులు జీర్ణించుకోలేక పోతున్నారు.

**ప్రమాదంపై విచారణ జరిపించాలి..**

ఉత్పత్తి, ఉత్పాదతకపై దృష్టిసారించిన యాజమాన్యం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకపోవడం ఏంటని మందమర్రి ఏరియా గుర్తింపుసంఘం బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ ప్రశ్నించారు. ఘటనపై పూర్తి విచారణ చేపట్టాలన్నారు. కంపెనీ నుంచి కార్మికుడికి రావాల్సిన బెనిఫిట్స్‌ను త్వరగా అందజేయాలన్నారు. కుటుంబానికి తమ యూనియన్ అండగా ఉంటుందన్నారు.


కర్రె రాజు (ఫైల్)

## బాధ్యతలు స్వీకరించిన మేనేజర్

శ్రీరాంపూర్, మార్చి 16: శ్రీరాంపూర్ ఉపరితలగని(ఓసీపీ) మేనేజర్‌గా బి బ్రహ్మాజీరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇందారంఓసీపీ నుంచి బదిలీపైవచ్చారు. శ్రీరాంపూర్ఓసీపీలో మేనేజర్‌గా పనిచేస్తున్న సుధీర్ రామకృష్ణాపూర్ ఓసీపీకి మేనేజర్‌గా బదిలీఅయ్యారు. బాధ్యతలు చేపట్టిన బ్రహ్మాజీరావుకు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన ఏజీఎం

రామకృష్ణాపూర్, మార్చి 16: రామకృష్ణాపూర్ సీఎస్‌పీలో నూతనంగా నిర్మించిన సబ్‌స్టేషన్,7,8బంకర్లలో నిర్మించిన స్టీల్ బంకర్లను మందమర్రి ఏరియా ఇంజనీర్ నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణలో రాజీపడేదే లేదని, బంకర్లను రీప్రొడక్ట్‌చేసి అదే విధంగా నూతనసబ్‌స్టేషన్ నిర్మాణం వేగవంతంగా పూర్తిచేయించి అన్ని స్విచ్చులను, వీసీబీలను అధునాతనంగా పూర్తిస్థాయిలో నిర్మితం అయ్యేలా చూడాలన్నారు. అలాగే రేక్స్ సకాలంలో డీసీలు పడకుండా కృషి చేస్తున్న కార్మికులందరినీ అభినందించారు. కార్యక్రమంలో డీవైఎస్ఈ చంద్రమౌళి, ఫోర్‌మెన్స్ కల్లెపెల్లి శ్రీనివాస్, వేణు, జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డీజిల్ బోజర్‌ను ప్రారంభించిన జీఎం


డీజిల్ బోజర్‌ను ప్రారంభిస్తున్న జీఎం రవి ప్రసాద్

రెబ్బెన, మార్చి 16: ఖైరిగూడ ఓసీపీలో శనివారం డీజిల్ బోజర్‌ను జీఎం రవిప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. యంత్రాలతో రికార్డుస్థాయిలో ఉత్పాదకతను పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూజీఎం నరేందర్, ప్రాజెక్టు అధికారి సత్యనారాయణ, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు మొగిలి, పిట్ సెక్రెటరీ మారం శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజనీర్ వీరన్న, గని మేనేజర్ ప్రవీణ్, సేఫ్టీఅధికారి రాజేశ్వర్‌రావు, బాలయ్య, చుక్కయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఈఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం

రెబ్బెన, మార్చి 16: బెల్లంపల్లి ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మాతా రీసెర్చ్ సెంటర్ సౌజన్యంతో శనివారం ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు డాక్టర్ విశ్వనాథ మహర్షి పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేద వైద్యం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతినెల16న ఆయుర్వేద వైద్యశిబిరంక్లబ్‌లో నిర్వహిస్తామన్నారు.

## పదో తరగతిలో ప్రతిభ చూపాలి

శ్రీరాంపూర్, మార్చి 16: సింగరేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు పదో తరగతిలో ప్రతిభ చూపాలని శ్రీరాంపూర్ జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. 67 మంది పదోతరగతి విద్యార్థులకు శనివారం ఆయన హాల్‌టికెట్లు, స్టడీ మెటీరియల్ అందించారు. పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎ రాజేశ్వర్, ఇన్‌చార్జి హెచ్ఎం రాధాకృష్ణమూర్తి, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.